బోదకాలు వ్యాధిని కలిసికట్టుగా నిర్మూలిద్దాం

కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

విశాలాంధ్ర - పెదపెంకి/బలిజపేట: పరిశుభ్రతని పాటించి కలిసికట్టుగా బోధకాల వ్యాధిని నిర్మూలిద్దామని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పిలుపు నిచ్చారు. బలిజపేట మండలం పెద్దపెంకి గ్రామంలో సోమవారం నిర్వహించిన బోదకాలు వ్యాధి నివారణ, నులిపురుగుల నిర్మూలన మాత్రలు మింగించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు ఏ ఒక్కరికి బోధకాలు వ్యాధి సోకకుండా నివారించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఒకప్పుడు పోలియో కేసులు ఎక్కువగా ఉండేవని, ప్రస్తుతం పోలియోను నిర్మించగలిగామన్నారు. అదేవిధంగా బోదకాలు వ్యాధిని అరికట్టేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. మండలంలోని 333 వరకు బోదకాలు వ్యాధి బాధితులు ఉన్నారని పేర్కొన్నారు. బోదకాలు నివారణకు వైద్యులు, ఎమ్ఎల్‌పిఎస్‌తో కూడిన వైద్య బృందాలను ఏర్పాటుచేసి మైక్రో ఫైలేరియా (బోదకాలు) పరీక్షలు రాత్రిపూట నిర్వహించడం జరిగిందన్నారు. మండలంలోని 57 వేల మందికి బోదకాలు వ్యాధి మాత్రలను మింగించే కార్యక్రమం చేపట్టనున్నామన్నారు. 15 రోజుల తర్వాత ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ఎమ్ఎల్‌పిఎస్‌లు ఇంటింటికి వెళ్లి మాత్రలు మింగిస్తారని వివరించారు. ప్రణాళిక ప్రకారం అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం తర్వాత అల్బెండజోల్ మాత్రలు వేయించాలన్నారు. గ్రామాల్లోని తడి, పొడి చెత్త వ్యర్థాలను వేరుచేసి చెత్త నుండి సంపద కేంద్రాలలో వర్మీ కంపోస్టు తయారీ చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.

పరీక్ష పే చర్చలో పాల్గొన్న కలెక్టర్

దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్‌గా నిర్వహించిన పరీక్ష పే చర్చ ప్రత్యక్ష ప్రసారంలో పెద్దపెంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతోపాటు కలెక్టర్ పాల్గొన్నారు. తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ప్రధానమంత్రి సందేశం మిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ మలేరియా అధికారి డా. శాంతి ప్రియ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్ భాస్కరరావు, జిల్లా విద్యా శాఖ అధికారి ఎన్.తిరుపతి నాయుడు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కే.రాబర్ట్ పాల్, జిల్లా మలేరియా అధికారి వై.మణి, తహశీల్దార్ రత్నకుమారి, ఎంపీడీవో విజయలక్ష్మి, ప్రోగ్రామ్ అధికారులు డా, వినోద్, డా. పి.ఎల్.రఘు కుమార్, పి.హెచ్.సి. వైద్యురాలు డా.కిరణ్మయి, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ధ్వజస్తంభ ప్రతిష్టకి కలెక్టర్‌కు ఆహ్వానం

విశాలాంధ్ర - పార్వతీపురం: మన్యం జిల్లాలోని పాలకొండలో 350 ఏళ్ల చరిత్రగలిగిన శ్రీ సీతారామస్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నూతన ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్‌ను సోమవారం కలెక్టర్ కార్యాలయంలో దేవాలయ ప్రధాన అర్చకులు చామర్తి శేషాచార్యులు (శేషుబాబు) మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానాన్ని అందజేశారు. ఈనెల ఫిబ్రవరి 19, 20, 21, 22 తేదీలలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం, కొత్తకలశ స్థాపనలు, ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహిస్తున్నందున రావాలని ఆహ్వానం అందజేశారు.

డీ వార్మింగ్ డేలో ఎంపీడీఓ

విశాలాంధ్ర - మక్కువ: మన్యం జిల్లా మక్కువ మండలంలో నులి పురుగులు నివారణ కార్యక్రంలో భాగంగా కొండ బుచ్చంపేట గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు మాత్రలు వేయించారు. ఈ

కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూపారాణి స్వయంగా దగ్గరుండి నులి పురుగులు వేయించారు. అలాగే కొండ బుచ్చిమిపేట గ్రామంలో ఉపాధి హామీ ద్వారా జరుగుతున్న పంట కాలువ పనులు పరిశీలించి కూలీలతో మాట్లాడడం జరిగింది. ఫీల్డ్ అసిస్టెంట్ మరియు టెక్నికల్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

ఈఈఏటీ పరీక్షలో జెడ్పీ విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర - మక్కువ: మన్యం జిల్లా మక్కువ మండలంలో ఎ సీడ్యుకేషనల్ ఎంఫనీ ఎన్‌జీఓ సంస్థ ద్వారా నిర్వహించిన ఈఈఏటీ ప్రతిభా పరీక్షలో రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకును మక్కువ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని సాధించింది. రెండో ర్యాంక్ సాధించిన పదో తరగతి విద్యార్థిని ఆర్.జ్యోష్నకు రూ.2 5వేలు, ధ్రువపత్రంతో పాటు బహుమతిని సంస్థ సీమాట్ డైరెక్టర్ మస్తానయ్య విజయవాడలో అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యా యురాలు ఎం.హేమలతతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు. గతంలో ఎన్ఎంఎంఎస్‌లో జిల్లా స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించింది.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - కొమరాడ: ఆన్‌లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ కె.నీలకంఠం అన్నారు. సోమవారం నాగవల్లి ఆవల ఉన్న గ్రామాలు గిరి శిఖర గ్రామాల్లో రావికోన, కుంభకోట పలు గ్రామాల్లో ఎస్ఐ ప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు పట్ల యువతీ యువకులు ఎక్కువగా మోసపోతున్నారని అన్నారు. వాహనదారులు నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని సూచించారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణకు డీ వార్మింగ్ తప్పనిసరి

జిల్లా ఇమ్యునైజేషన్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జగన్మోహన్

విశాలాంధ్ర - కురుపాం: డీవార్మింగ్ డే కార్యక్రమాన్ని వైద్యారోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డా టి.జగన్ మోహన రావు కురుపాంలో అంగన్వాడీ కేంద్రాలు, కేజీబీవీ పాఠశాలలో సోమవారం పరిశీలించారు. పిల్లలకు, విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు సిబ్బంది వేస్తున్న తీరు, త్రాగునీరు, పిల్లల హాజరు వివరాలు పరిశీలించారు. ఏవైనా కారణాలచే హాజరు కాని వారికి 17న జరిగే మాప్-అప్ కార్యక్రమంలో పూర్తి చేయాలన్నారు. కార్యక్రమ వివరాల నివేదికలను ఆరోగ్య కార్యాలయానికి సమర్పించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. నులిపురుగుల వల్ల పోషకాహార లోపం, రక్త హీనత, బరువు తగ్గడం, ఆకలి మందగించటం తదితర సమస్యలు ఏర్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చీకటి శంకరరావు, డెమో వై.యోగేశ్వరరెడ్డి, ఎపిడమిక్ ఈఓ ఎల్.సత్తిబాబు, కేజీబీవీ ప్రిన్సిపాల్ యు.ఉమ, వైద్య సిబ్బంది ప్రత్యూష, పద్మ, మురళీ కృష్ణ, అంగన్వాడీ సిబ్బంది సూర్యకుమారి, శోభారాణి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగు మాత్రలు ప్రతి ఒక్కరూ వేసుకోవాలి

ఎంపీడీఓ శంబంగి రమేష్

విశాలాంధ్ర - జియ్యమ్మవలస: మండల కేంద్రంలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలురు)లో సోమవారం ఎంపీడీఓ శంబంగి రమేష్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు నులి పురుగుల మాత్రలు (డీ వార్మింగ్ టాబ్లెట్స్) వేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులిపురుగుల నివారణ కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని ఈ నులిపురుగుల వలన అనేక రోగాల బారిన పడుతూ అనగా దీనివలన శరీరంలో రక్తహీనత, ఆకలి లేకపోవడం, కడుపునొప్పి, వికారం, బరువు తగ్గడం వంటి అనేక సమస్యలు తలెత్తుతాయని అన్నారు. పాఠశాలలో 71 మంది విద్యార్థులకు గాను 68 మందికి ఆయనే స్వయంగా మాత్రలు వేయించి విద్యార్థులకు అవగా హన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు వావిలపల్లి ధనుంజయ నాయుడు, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు వీఆర్వోల సస్పెన్షన్: కలెక్టర్

విశాలాంధ్ర - పార్వతీపురం: రెవిన్యూ శాఖలోని మ్యూటేషన్ల పరిష్కార నేప థ్యంలో విధుల్లో అలసత్వం వహించిన ఇద్దరు వీఆర్వోలను సస్పెన్షన్ చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. మరో విఆర్వోకు క్రమశిక్షణ చర్యల్లో భాగంగా ఆర్టికల్ ఆఫ్ చార్జెస్‌కు ఆదేశాలు జారీచేసినట్లు కలెక్టర్ శ్యాంప్రసాద్ తెలిపారు. రెవిన్యూ గ్రామసభలు, రీ సర్వేల్లో వచ్చిన మ్యూటేషన్ల పరిష్కారంపై సంబంధిత తహశీల్దారులు, విఆర్వోలు, విలేజ్ సర్వేయర్లతో జాయింటు కలెక్టర్ 7న వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని సాలూరు మండలం శివరాంపురం సచివాలయం విఆర్వో దాడి చిన్నయ్య, సీతంపేట మండలం పుల్లిపుట్టి సచివా లయం విఆర్వో ఎ.అయ్యప్ప విధుల్లో అలసత్వం వహించడమే కాకుండా, కాలపరిమితి దాటి దరఖాస్తులను పెండిం గులో ఉంచడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తంచేశారు. దీనివలన అటురైతులు, ప్రజలకు ఇబ్బందులు వస్తున్నందున ఆఇద్దరు వీఆర్వోలను సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇకపై ఏ ఒక్క వీఆర్వో, విలేజ్ సర్వేయర్ వారివిధుల్లో అలసత్వం వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

మన్యం బంద్‌కు సహకరించండి



విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: 1/70 చట్టాన్ని సవరించాలని అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మన్యం జిల్లాలో ఫిబ్రవరి 12న జరగనున్న మన్యం బంద్‌కు సహకరించాలని గిరిజన, ప్రజా సంఘాల, వామపక్ష నాయకులు కోరారు. ఈమేరకు పార్వతీపురం ఐటీడీఏ పీఓ, డీఈఓ, ఆర్టీసీ డిపో మేనేజర్‌లను కలిసి విజ్ఞప్తి చేశారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి టి.జీవన్న, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు పాలక రంజిత్ కుమార్, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కద్రక రామ స్వామి, గిరిజన సమాఖ్య నాయకులు పువ్వల ప్రసాద్, సీపీఎం నాయకులు గొర్లి వెంకటరమణ, అఖిల భారత గ్రామీణ వ్యవసాయ కార్మిక సంఘం (అయ్యార్ల) జిల్లా కార్యదర్శి పీ.సంఘ పాల్గొన్నారు.

అడవిని ఆక్రమించే ఆలోచనలో కూటమి

1/70 చట్టాన్ని సవరించడం సంక్షేమం కాదు మన్యం బంద్‌కి సంపూర్ణ మద్దతు తెలపాలి మాజీ ఉపముఖ్యమంత్రి రాజన్నదొర

విశాలాంధ్ర - సాలూరు: అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు 1/70 చట్టాన్ని సవరించినప్పుడు ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు అభివృద్ధి చెందుతారన్న వ్యాఖ్యలకు నిరసనగా ఈనెల 11, 12 తేదీల్లో నిర్వహించే మన్యం బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలపాలని మాజీ ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర పిలుపునిచ్చారు. సోమవారం తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ కూటమి నాయకులు అడవిని ఆక్రమించి అడవిలో గిరిజనులకు హక్కు లేకుండా చేద్దామన్న ఆలోచనలో ఉన్నారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడల్లా గిరిజన చట్టాలకు రక్షణ లేకుండా సవరణ కోసం ప్రయత్నం కొన సాగుతూ ఉందన్నారు. ఈ ప్రయత్నాన్ని గిరిజన నాయకుడిగా తాను పూర్తిగా వ్యతిరేకిస్తున్నానని తెలిపారు. నిజమైన గిరిజన సంఘాలు, గిరిజనులు బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలపాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో షెడ్యూల్డ్ గ్రామాలుగా గుర్తించడంతోపాటు జీఓ నంబర్ 3ను పునరుద్ధరిస్తానని స్థానిక ఎమ్మెల్యే, గిరిజన మంత్రి సంధ్యా రాణితోపాటు శంఖారావం సభలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు ప్రకటించారన్నారు. షెడ్యూల్డ్ గ్రామాలలో చేర్చమని జగ్గుదొరవలసలో సంవత్సరాల పాటు పోరాటం చేసిన గిరిజన సంఘాల నాయకులు ఎన్నికల ప్రచారంలో టీడీపీ ఇచ్చిన హామీను నిలబెట్టుకోమని నేడు గిరిజన మంత్రిని కోరాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు జరజాపు మోహన్, విరిడి రామకృష్ణ, మద్దిల గోవింద, నెమలిపిట్ట కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి నేతలు బంద్‌కు మద్దతివ్వకుండా కుంభమేళాకు పయనమా...?

విశాలాంధ్ర - పాడేరు: సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు 1/70 చట్టం సవరణ చేస్తేనే గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందుతుందనే వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ ప్రజా సంఘాలు ఈనెల 11, 12 తేదీల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన 48 గంటల మన్యం బంద్ కూటమి నేతలకు కలిసి వచ్చినట్లు అయింది. ఇదే అదునుగా భావించిన ఏజెన్సీ గిరిజన కూటమి నేతలు పెద్ద ఎత్తున కుంభమేళాకు ప్రయాణం అవుతున్నారా అంటే..? అవుననే చెప్పక తప్పదు. సోమవారం ఉదయం నుండే ఏజెన్సీ నుండి ఒకొక్కరు ఒకొక్క మార్గాన ప్రయాణం ఎంచుకొని వెళ్లడం కనిపించింది. అంటే దీని అర్థం 1/70 చట్టంపై సభాపతి చేసిన వ్యాఖ్యలు ఈ నేతలు సమర్థించుకొని వచ్చినట్లే అవుతుందని పలువురు విశ్లేషకులు బహిరంగంగా ఆరోపణలు చేస్తున్నారు. ఒకవైపు ప్రజా సంఘాలు గిరిజన మేధావులు ఇప్పటికే గిరిజన కూటమినేతల వైఖరి తెలియజేయాలని లేనిపక్షంలో గిరిజన ద్రోహులుగా మిగిలిపోతారని పలు రకాలుగా హెచ్చరికలు చేస్తున్నప్పటికీ కూడా నోరుమెదపకపోవడం తగదని అంటున్నారు. రెండురోజుల బందుకు పిలుపునివ్వడంతో మైదాన ప్రాంతానికి ప్రయాణం అవడంతో తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. పార్టీలకు అతీతంగా గిరిజన ప్రాంత నేతలు బంద్‌కి సంపూర్ణ మద్దతిస్తుంటే రాజకీయ లబ్ధి కోసం కూటమి నేతలు పాకులాడడం ఎంతవరకు సమంజసం అని నిలదీస్తున్నారు.

మన్యం బంద్ గోడపత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర - చింతపల్లి: ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యలకు నిరసనగా అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు తలపెట్టిన 48 గంటల అల్లూరి జిల్లా మన్యం బంద్‌ను జయప్రదం చేయాలని వైసీపీ ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు పిలుపునిచ్చారు. మండల కేంద్రానికి కూతవేటు దూరంలోని అంతర్లలో స్థానిక జడ్పిటిసి పోతురాజు బాలయ్యతో కలిసి 48 గంటల నిరవధిక మన్యం బంద్ వాల్ పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులకు

రాజ్యాంగం కల్పించిన చట్టాలు సవరిస్తే గిరిజనులంతా తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్ర శాసనసభ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు 1/70 చట్టాన్ని సవరించాలనే వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో లక్కవరపుపేట మాజీ ఎంపీటీసీ కంకిపాటి రామారావు, వైసీపీ అరకు పార్లమెంట్ కార్యదర్శి పాంగి గణబాబు, వైసీపీ నాయకులు కొర్ర నారాయణరావు, కంకిపాటి గిరిబాబు, వంతల చంటిబాబు, కవడం ఈశ్వరరావు, చల్ల నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులోకి అమెజాన్ డాట్ ఇన్ ప్యార్ బజార్ స్టోర్

విశాలాంధ్ర - పాడేరు: ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డేని మరింత ప్రత్యేకంగా చేసేందుకుగాను ప్యార్ బజార్ పేరుతో కొత్త స్టోర్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు అమెజాన్ డాట్ ఇన్ ప్రతినిధి చెప్పారు. కొత్త స్టోర్ ఫ్రంట్ అయిన అమెజాన్ బజార్లో ఈ స్టోర్ బజార్ ఫ్యాషన్, గృహాలంకరణ, వంటగది ఉత్పత్తులు, ఫోన్ యాక్సెసరీలపై భారీ తగ్గింపులను ఆఫర్ చేస్తుందన్నారు. చక్కని రొమాంటిక్ డేట్‌కు సొబగులు అద్దేందుకు మెరిసే జ్యువలరీ మొదలుకుని, వీ డే అలంకరణకు వ్యక్తిగత అభిరుచిని తెలియచెప్పే మనసును హత్తుకునే గృహాలంకరణ సామాగ్రి వరకు చక్కని వాలెంటైన్స్ డే కోం కావలసినవి అన్నీ అమెజాన్ బజార్ వారి ప్రత్యేకంగా రూపొందించిన ప్యార్ బజార్ విభాగంలో లభిస్తాయన్నారు. కేవలం రూ. 99తో ప్రారంభం కానుంది. అమెజాన్ బజార్తో, బడ్జెట్ను గురించి జాగ్రత్త వహించే షాపర్లు కూడా ఫ్రీ డెలివరీ, డెలివరీ లభించిన తర్వాత చెల్లింపు, ఇబ్బం దులు లేని 5-రోజుల రిటర్న్ సౌకర్యాలను పొందవచ్చునని చెప్పారు.

హౌస్ హోల్డ్ జియో ట్యాగింగ్‌పై సమీక్ష

విశాలాంధ్ర - అనంతగిరి: మండలంలో ఉన్న 24 పంచాయతీల కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏవివి కుమార్ నిర్వహించారు.

సోమవారం జరిగిన ఈ సమావేశంలో ముఖ్యంగా మిస్సింగ్ సిటిజెన్ మ్యాపింగ్, మిస్సింగ్, ఎంప్లాయ్ మ్యాపింగ్, నాన్ రెసిడెన్స్ వంటివి సచివాలయాల వారిగా ఈ నెల 15 లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే హౌస్ హోల్డ్ జియో కోఆర్డినేషన్ కూడా పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న పీఎం జన్‌మాన్ హౌసింగ్, పీఎంఏవై హౌసింగ్, ఎన్టీఆర్ హౌసింగ్ వంటి సర్వే పనులు కూడా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తక్షణమే సర్వే చేసి నివేదిక ఇవ్వాలని సూచించారు. గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది ప్రతి ఒక్కరు సమయానికి ఆన్లైన్ విధానంలో హాజరు అటెండెన్స్ వెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు

విశాలాంధ్ర - కొయ్యూరు: రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్సీ ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఎన్నికల కోడ్ అతిక్రమిస్తే అటువంటి వారిపై ఎన్నికల కమిషన్ కఠిన చర్యలు తీసుకుంటుందని ఎస్సై కిషోర్ వర్మ తెలిపారు. 11, 12, తేదీల్లో మన్యం బంద్‌కు గిరిజన సంఘాలు వివిధ పార్టీలు పిలుపునిచ్చాయి అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై కిషోర్ వర్మ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులను ఇతర రవాణా సేవలకు అంతరాయం కలిగించకూడదని, దుకాణాలు మూసివేయాల్సిన అవసరం లేదన్నారు. అలాగే ట్రాఫిక్ రద్దీకి అంతరాయం కలిగించకూడదని, బహిరంగ ప్రదేశాల్లో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపుగా ఉండకూడదు అన్నారు. అన్ని అధికారిక వర్గాలు ప్రజలు సహకారాన్ని కోరుతున్నామని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల నియమాలని పగడ్బందీగా పాటించాలని ఆయన కోరారు.

మన్యం బంద్ విజయవంతం చేయాలి

ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

విశాలాంధ్ర - అరకులోయ: 11, 12 తేదీల్లో జరగబోవు రెండు రోజుల 48 గంటలు రాష్ట్ర మన్యం బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో అరకులోయ డిగ్రీ కళాశాల నుండి అరకు జైపూర్ జంక్షన్ వరకు బైక్ ర్యాలీ ప్రచారం నిర్వహించారు. ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర జిల్లా కార్యదర్శులు కిల్లో సురేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో 1/70 చట్టం ఉండడం వలన టూరిజం అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని, ఆదివాసులకు ఆర్థిక స్థోమత లేక పెట్టుబడి పెట్ట లేకపోతున్నారని, ఆదివాసీ ప్రాంతంలో ఉన్న 1/70చట్టం సవరణ చేయాలని రాష్ట్ర శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు అనడం తగదన్నారు. ఆదివాసులను చులకన భావంతో అవహేళన చేస్తూ మాట్లాడడం ఆదివాసీ సమాజానికి తీవ్ర ద్రోహం చేయడమేనన్నారు. ఆదివాసీ ప్రాంతంలో ఉన్న చట్టాలను పటిష్టంగా అమలు చేసి, గిరిజన ప్రాంతాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలని ఆదివాసీలకు 100% రిజర్వేషన్ చట్టం చేయాలని, ప్రత్యేక గిరిజన డిఎస్సి తీసి ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి డి.ఆనంద్, కాంగ్రెస్ నాయకులు వి.చిన్న స్వామి, సిపిఎం మండల కార్యదర్శి కె.రామారావు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి వి.ఉమా మహేశ్వరరావు, డిఎల్ఓ జిల్లా అధ్యక్షులు కె.ప్రసన్న కుమార్, ఆదివాసీ పరిరక్షణ సమితి అధ్యక్షులు చట్టు మోహన్ రావు, ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి గత్తుం బుజ్జి బాబు, మండల నాయకులు కె.జగన్నాథం, కె.బుజ్జి బాబు, వి.నాని బాబు, కె.మగ్గన్న సహాదేవ్ బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకోవాలి

విశాలాంధ్ర - హుకుంపేట: పిల్లలందరూ నులి పురుగులు నిర్మూలనకు మాత్రలు వేసుకోవాలని అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో ఉన్న కె.జి.బి.వి బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారితో కలిసి విద్యార్థినీ, విద్యార్థులకు నులి పురుగుల నిర్మూలనకు అల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాతూ 2 సం నుండి 19 సంవత్సరాల వయసు లోపల ఉన్న విద్యార్థులంతా ఒక అల్బెండజోల్ మాత్ర వేసుకోవాలని చెప్పారు. ఈ మాత్రలు వలన ఏ విధమైన ఇబ్బందులు ఉండవని, ఏ విధమైన ఇబ్బందులు తలెత్తినా వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. జిల్లాలో 3 లక్షల 35 వేల మంది పిల్లలు ఉన్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సి.జమాల్ బాషా, ఎస్ఎస్ఏ జిల్లా ఎడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ స్వామి నాయుడు, డిఈవో ఓ.బ్రహ్మాజీ, ఆర్.బి.ఎస్. డిప్యూటీ డైరెక్టర్ రజని, పి.హెచ్.సి. వైద్యాధికారులు, ఎంఈఓలు చెల్లయ్య, ఈశ్వరరావు, ప్రోగ్రాం మేనేజర్ ఏగిరెడ్డి కిషోర్ కుమార్, బి. లక్ష్మయ్య, ఎం.పి.హెచ్.ఇ.ఓ. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, వైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రహదారి దిగ్బంధం చేసిన భూ బాధితులు

విశాలాంధ్ర - డుంబ్రిగూడ: ఏకలవ్య పాఠశాల నిర్మాణానికి స్థలమిచ్చిన భూ బాధితులు సోమవారం డుంబ్రిగూడ మండల ప్రధాన రహదారిని దిగ్బంధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ వ్యవసాయ పట్టా భూములను ఏకలవ్య పాఠశాల నిర్మాణా నికి ఇస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం తగదన్నారు. ఏకలవ్య పాఠశాల నిర్మాణానికి స్థలం ఇచ్చిన మాకు తక్షణమే ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, లేనిపక్షంలో తమ స్థలాన్ని తమకు అప్పగించాలని నినాదాలు చేశారు. తమకు న్యాయం చేయాలని 18 రోజులుగా నిరసన దీక్షలు చేపడుతున్న అధికారుల తీరులో ఎటువంటి చలనం లేకపోవడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి టి.రామదాసు, ఆరమ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ అప్పలరాజు, గుంటగన్నెల ఎంపీటీసీ పద్మ, లైగండ ఎంపిటిసి రామారావు, పోతంగి మాజీ సర్పంచ్ మధురావు, వైసీపీ మండల నాయకులు గణపతి, ఆరమ సర్పంచ్ దేవ్ గున్, సిపిఎం, సిపిఐ మండల కార్యదర్శి పోతురాజు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

బంద్ జయప్రదం కోరుతూ ప్రచారం

విశాలాంధ్ర - పెదబయలు: ఈనెల 11 ,12 తేదీల్లో జరిగే రాష్ట్ర మన్యం బంద్ జయప్రదం చేయాలని గిరిజన సంఘం మరియు జేఏసీ నాయకులు సోమవారం పెదబయలు వారపు సంతలో ప్రచార కార్యక్రమం చేపట్టారు. 1/70 చట్టాన్ని సంరక్షించుకునే బాధ్యత ప్రతి గిరిజనుడిపై ఉందని 11,12 తేదీల్లో జరగబోయే బంద్‌లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అలాగే ప్రభుత్వ కార్యాలయంలో వినతి పత్రాలు అందించి బంద్ జయప్రదం చేయాలని ఎమ్మార్వో ఎంపీడీవో ఎస్సైతోపాటు అన్ని ప్రభుత్వ కార్యాలయంలో వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు బొండా సన్నీ బాబు, వైసీపీ మండల అధ్యక్షులు, మజ్జి చంద్రబాబు, సందడి కొండ బాబు, పీసా కమిటీ రోగులుపేట కార్యదర్శి జంబు దేవరాజు, గిరిజన సంఘం మండల అధ్యక్షులు బొండా గంగాధరం, బీఎస్పీ మండల నాయకులు లోచలి భగీరథి మోహన్, గలగండ సర్పంచ్ పూజారి లోహిదాసు తదితరులు పాల్గొన్నారు.

5 వేల మంది చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు

విశాలాంధ్ర - కొయ్యూరు: జాతీయ నులిపురుగులు నిర్మూలన దినోత్సవం సందర్భంగా ప్రాజెక్టు పరిధిలో ఐదు వేల మంది చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలను వేయడం జరిగిందని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారి కె.విజయ కుమారి తెలిపారు. మండలంలో గల ఏడు ఐసీడీఎస్ సెక్టార్ల పరిధిలో 165 కేంద్రాల్లో ఐదు వేల మంది పిల్లలకు ఈ టాబ్లెట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఐసిడిఎస్ సూపర్వైజర్లు తమ పరిధిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డౌనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు ఎమ్మెస్‌కే నాగమణి, సూపర్వైజర్ సునీత పాల్గొన్నారు.

పత్రికా విలేఖర్లు కావలెను

విశాలాంధ్ర తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఈక్రింది మండలాలు మారేడుమిల్లి, రంపచోడవరం, ప్రాంతాలకు అనుభవం గల విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెం. 7989138129, 7386603589

పెదఅంకలంలో డీ వార్మింగ్ డే

విశాలాంధ్ర - సీతానగరం: జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని (డీ వార్మింగ్ డే) మండలంలోని పెదఅంకలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహించడం జరిగిందని వైద్యాధికారులు రాధాకాంత్, రమ్య, ఈఓ సూర్యనారాయణలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.భాస్కరరావు అదేశాలు, సూచనలు మేరకు 1 నుండి 19ఏళ్ల లోపు పిల్లలకు నులిపురుగులు నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం జరిగిందన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం తర్వాత ఈ అల్బెండజోల్ మాత్రలను వేయించామని తెలిపారు. తమ పరిధిలో 1737 మందికి 1547 మంది పిల్లలకు వేయడం మిగిలిన వారికి ఈనెల 17న వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై కళాజాత

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలో నాబార్డ్ వారి సౌజన్యంతో తుని రీజినల్ మేనేజర్ వారి ఆదేశాల మేరకు రాజమహేంద్రవరం విభూతి బ్రదర్స్ కళాజాత బృందం వారిచే ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మెజీషియన్ మ్యాజిక్ షో జానపద గీతాలు ఆశ బలరి కార్యక్రమాల ద్వారా రేఖపల్లి ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలో సీతంపేట, రేఖపల్లి, విఆర్ పురం, రాజుపేటలలో ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా, యోజన పథకం, ప్రధానమంత్రి సురక్ష, ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ రెండు వేలకు 40 లక్షలు ఇన్సూరెన్స్, పిఎమ్ విశ్వకర్మలోను స్వయం సిద్ధ పథకం ఎన్పీఎస్ వాత్సల్య పథకం, బాలికా సుకన్య సమృద్ధి యోజన పథకం తదితరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాబృందం విభూతి లోవరాజు, ప్రసాద్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

48 గంటల బంద్‌కు సంపూర్ణ మద్దతు

అల్లూరి యూత్ అధ్యక్ష, కార్యదర్శులు

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: 1/70 చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా ప్రస్తుత అధికార పార్టీ ముఖ్య నాయకులు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఈనెల 11, 12 తేదీల్లో చేపట్టే రాష్ట్ర బంద్‌కు సంపూర్ణ మద్దతునిస్తామని స్థానిక అల్లూరి యువజన సేవా సంఘం మండల అధ్యక్షుడు కే.సూర్య ప్రకాష్, కార్యదర్శి ఎం.నవసూర్యలు తెలిపారు. ఈ సందర్భంగా వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు టూరిజం పేరిటతో గిరిజనులకు గుండెకాయ లాంటి 1/70 చట్టంపై మాట్లాడిన వ్యాఖ్యలు సరికాదన్నారు. గతంలోని వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు జీవో నెంబర్ 3పై ఏ ఒక్క వైసీపీ ప్రజాప్రతినిధులు ప్రశ్నించిన దాఖలాలు లేకపోవడంతో జీవో నెంబర్ 3 గిరిజనులకు దూరమైందన్నారు. ప్రస్తుతం 1/70 చట్టంపై ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలపై నిలదీసే టిడిపి నాయకుడు లేడన్నారు. గిరిజన ప్రజాప్రతినిధులు అయిన ఎమ్మెల్యేలు ఎంపీలకు ఆ జీవోలు వర్తించవా అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. గిరిజన చట్టాలు హక్కులపై ఉల్లంఘించే వాక్యాలతో ముందుకు వస్తే గిరి పుత్రుల ఆగ్రహవేశానికి గురికావాల్సిందేనని వారు హెచ్చరించారు. గిరిజన హక్కులు చట్టాలపై మాట్లాడిన అయ్యన్నపాత్రుడు తక్షణమే గిరిజనులకు క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో ఇటువంటి ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

గుండె సంబంధిత వైద్యంపై అవగాహన

విశాలాంధ్ర - కూనవరం: గుండె సంబంధిత సమస్య ఉన్నట్లయితే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని కూనవరం మండలం కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డా. కె.మహేష్ బాబు తెలిపారు. సోమవారం నాడు గుండె నొప్పి వచ్చినప్పుడు తీసుకోవలసి జాగ్రత్తలు, అలాగే తక్షణమే అందించే వైద్య సేవలపై ఆయన రోగులకు, ప్రజలకు అవగాహన

కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్టెమి పేరుతో ప్రభుత్వ ఆసుపత్రు లలో గుండె నొప్పి వచ్చిన వారికి గంట వ్యవధి లో అందించే రూ. యాభై వేల విలువైన ఇంజక్షన్ ను కోతులగుట్ట ఆసుపత్రిలో అందుబాటులో కి తెచ్చిందని తెలిపారు. ఈ సౌకర్యాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. అలాగే ఈ సమాచారాన్ని ప్రతీ ఒక్కరూ తెలుసుకొని అందరికి తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా. వివేక్ నాయక్, డా. తేజ, గైనకాలజిస్ట్ డా. శ్వేత, డా ప్రజ్వల, ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి డా. షామిన్, హెడ్ నర్స్ బి. బొజ్జి, ఫార్మసీ ఆఫీసర్ తుష్టి జోగారావు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంపీడీవోగా రామాంజనేయ ప్రసాద్

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: మండల ఇన్‌చార్జి ఎంపీడీవోగా పి.రామాంజనేయ ప్రసాద్ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.

పకడ్బందీగా పదో తరగతి పరీక్షలు నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

విశాలాంధ్ర - పార్వతీపురం: జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి, ఎక్కడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. పరీక్షల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లలో భాగంగా సోమవారం కలెక్టరు కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 17 నుంచి ఏప్రిల్ 1వరకు 10వ తరగతి పరీక్షలు ఉదయం 9.30 గం.ల నుంచి మధ్యాహ్నం 12.45 గం.ల వరకు జరుగుతాయని అన్నారు. జిల్లావ్యాప్తంగా 10,455 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కానున్న నేపథ్యంలో ప్రతి పరీక్షా కేంద్రంలో పక్కా ఏర్పాట్లు ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలలో మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని విద్యా శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా బస్సులను ఏర్పాటు చేయాలని, బస్సు సౌకర్యం లేని గ్రామాల నుంచి ప్రత్యేక బస్సులు నడపాలని ప్రజా రవాణాశాఖ అధికారులకు ఆదేశాలు జారీచేసారు. రైల్వే గేట్లు గల గ్రామాల నుంచి విద్యార్థులు ముందుగా బయలు దేరేటట్లు చూడాలని తెలిపారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. పరీక్షా కేంద్రాలలో తాగునీరు ఏర్పాటు చేయాలని అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షను అమలు చేయాలని, ఎస్కార్ట్, పోలీసు బందోబస్తు ఏర్పాటుచేయాలని పోలీసు అధికారులకు తెలిపారు. పరీక్షల నిర్వహణ తనిఖీ చేయుటకు సిట్టింగు, ఫ్లయింగు స్క్వాడ్ లను ఏర్పాటు చేయాలని, పరీక్షల నిర్వహణ అనంతరం జవాబు పత్రాల బండిల్స్ సకాలంలో పంపించుటకు పరీక్షల నిర్వహణ అధికారులకు తపాలా శాఖ సిబ్బంది సహకరించాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఆయా శాఖలకు కేటాయించిన పనులను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి సమర్ధవంతంగా నిర్వహించాలని కోరారు. జిల్లా విద్యాశాఖాధికారి డా.నల్ల తిరుపతి నాయుడు పరీక్షల ఏర్పాట్లపై వివరిస్తూ జిల్లాలో 220 పాఠశాలలకు చెందిన 10,455 మంది విద్యార్థులు పదవతరగతి పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. వీరిలో 10,367 మంది విద్యార్థులు రెగ్యులర్ కాగా, 88 మంది ప్రైవేటుగా పరీక్షలకు హాజరుకానున్నారని అన్నారు. జిల్లా లోని 67 పరీక్షా కేంద్రాలకు 67 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 67 మంది శాఖాధికారులు, 3 ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమిస్తున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డి వార్మింగ్ డేలో డీఎంహెచ్ఓ

విశాలాంధ్ర - సీతానగరం: జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం (డీ వార్మింగ్ డే) ద్వారా అర్హులైన పిల్లలందరికీ జిల్లాలో అల్బుండంజెల్ మాత్రలు వేయడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్ రావు తెలిపారు. సోమవారం నాడు సీతానగరం మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆయన ఆయన చేతుల మీదగా పిల్లలకు మాత్రలను వేశారు.జిల్లాలో నులిపురుగుల నివారణ చేసేందుకు ఈ మాత్రలు ఎంతో ఉపయోగకరమన్నారు. 1నుండి 19ఏళ్ల లోపు పిల్లలకు నులి పురుగులు నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం జరిగిందన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో వేయడం జరిగిందన్నారు. విద్యాశాఖ, వైద్యశాఖ, ఐసీడీఎస్ తదితర శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 1,96,612 మంది పిల్లలు, విద్యార్థులకు 3,845 కేంద్రాల ద్వారా డీవార్మింగ్ డే కార్యక్రమం సోమవారం నిర్వహించి ఆల్బెండజోల్ మాత్రలు వేసే కార్యక్రమం నిర్వహించామన్నారు. ఇందులో 1నుండి ఐదేళ్ల లోపు 55,234 పిల్లలు ఉన్నారని,5సం. నుండి 19సం. వరకు 1,41,378 విద్యార్థులు ఉన్నారని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో పాఠశాలల్లో జూనియర్ కళాశాలలో వీటిని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఏవైనా కారణాలచేత ఆల్బెండజోల్ మాత్ర వేయబడని పిల్లలకు ఈనెల 17న వేయడం జరుగుతుందన్నారు. డిఐఓ డా.నారాయణ రావు, డిప్యూటీ డిఎంహెచ్ఓలు డా. కె.విజయపార్వతి, డా కెవిఎస్ పద్మావతి, ప్రోగ్రాం అధికారులు డా టి. జగన్మోహనరావు, డా పీఎల్ రఘుకుమార్,డా ఎం.వినోద్,డా శ్రీధర్, డిఎస్ఓ శంకర్ తదితరులు జిల్లా వ్యాప్తంగా పర్యవేక్షణ చేసి శతశాతం మాత్రలు వేసే చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఉషారాణి, పావని, మండల విద్యాశాఖ అధికారి సూరిదేవుడు, హెచ్ ఎం ఇలా ప్రసన్న లక్ష్మి, సి హెచ్ ఓ రమణ, హెచ్ ఎస్ శర్మ, హెచ్ వి భవానీ, సీనియర్ అసిస్టెంట్ మురళి,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో డీ వార్మింగ్ డే

విశాలాంధ్ర - సీతానగరం: జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని (డీ వార్మింగ్ డే) స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిదిలో నిర్వహించడం జరిగిందని వైద్యాధికారులు ఉషారాణి, పావని, సిహెచ్ఓ ఎన్వీ రమణలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్, జిలా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.భాస్కరరావు అదేశాలు, సూచనలు మేరకు 1 నుండి 19ఏళ్ల లోపు పిల్లలకు నులిపురుగులు నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం జరిగిందన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో వేయడం జరిగిందన్నారు. తమపరిధిలో 4080 మందికి 3970 మంది పిల్లలకు వేయడం జరిగిందని, మిగిలిన వారికి ఈనెల 17న వేస్తామన్నారు. విద్యాశాఖ, వైద్యశాఖ, ఐసీడీఎస్ తదితర శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎస్ శర్మ, హెచ్‌వి భవానీ, సీనియర్ అసిస్టెంట్ మురళి పాల్గొన్నారు.

పైడిమారమ్మతల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే బోనెల

విశాలాంధ్ర - పార్వతీపురం: మండలంలోని హెచ్.కారాడవలస గ్రామంలోని పైడిమారమ్మతల్లిని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర దర్శించుకున్నారు. సోమవారం జరిగిన వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరై పూజలు నిర్వహించారు. పెదిరెడ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని పూజించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదిరెడ్ల సత్యనారాయణ, శ్రీవాణి దంపతులు, టిడిపి సీనియర్ నాయకులు బార్నాల సీతారాం, జి రవికుమార్, గొట్టాపు వెంకటరమణ, భాస్కరరావు, జనసేననాయకులు, మణి, గోవిందమ్మ, భక్తులు పాల్గొన్నారు.

పదిలో శత శాతం ఉత్తీర్ణత సాధించాలి

ఎంపిడివో లక్ష్మణరావు

విశాలాంధ్ర - గంగవరం: పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు విద్యార్థులు కృషి చేయాలని ఎంపీడీవో లక్ష్మణరావు అన్నారు. స్థానిక గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు అవసరమైన మనో ధైర్యాన్ని విద్యార్థులకు కలిగే విధంగా చూడాలని ప్రశాంతమైన వాతావరణంలో ఇటువంటి భయాందోళనలు పడకుండా అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో నెలకొని ఉన్న

సమస్యలను ప్రధానోపాధ్యాయుడు ఆర్మీ సత్యనారాయణను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల టాబ్లెట్స్ పిల్లలకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ భావన, ఉపాధి హామీ ఏపీవో ప్రకాష్, పాఠశాల సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రీ ఫైనల్ పరీక్షలు తనిఖీ చేసిన ఎంఈఓ

విశాలాంధ్ర - చింతూరు: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి విద్యార్థులకు జరుగుతున్న ప్రీ ఫైనల్ పరీక్షలను ఎంఈఓ లక్ష్మీనారాయణ తనిఖీ చేశారు. విద్యార్థులకు శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

అయ్యన్న వ్యాఖ్యలపై కూటమి స్పందించకపోవడం అన్యాయం

వైసిపి జిల్లా కార్యదర్శి సుమర్ల సూరిబాబు

విశాలాంధ్ర - కొయ్యూరు: గిరిజన ప్రజల కు జీవనాధారమైన 1/70 చట్టంపై బాధ్యతాయుతమైన రాజ్యాంగం కల్పించిన స్థానంలో ఉన్న స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అవహేళనగా మాట్లాడితే కూటమి నాయకులు నోరు ఎత్తకపోవడంతో అసలు టిడిపి నాయకులు కూటమి వైప, లేక గిరిజనుల వైపా స్పష్టం చేయాలని వైఎస్ఆర్పిపి అల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి సుమ్మర్ల సూరిబాబు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ పాడేరు నియోజకవర్గం కూటమిలో కీలకంగా ఉన్న మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, పర్యాటక శాఖ డైరెక్టర్ కిల్లి వెంకట రమేష్ నాయుడు, రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ లు అసలు ఎవరు వైపు ఉన్నారో తేల్చి చెప్పాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారు ప్రశ్నించారు.

బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న రమేష్ నాయుడు శ్రావణ్ కుమారులు గిరిజనుల పక్షాన కనీసం పత్రిక ప్రకటనలు కూడా గిరిజనులు పక్షాన చేయలేని పరిస్థితుల్లో ఉండడం సిగ్గుచేటు అన్నారు. నాయకులుగా పార్టీలు ముఖ్యం కాదని మనం అందరం వేసే ప్రతి అడుగు గిరిజన బిడ్డలపై ప్రభావం చూపుతుందన్నారు ఎన్నికల టైం లో ఓట్లు అడిగేదానికన్నా గిరిజనులకు ఏం చేశామనే ఆలోచన దయచేసి చేయండి అని కోరారు. ఇప్పటికైనా కూటమి నాయకులు గిరిజనుల వైపు నిలవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు.

బంధాలన్నింటిలో గొప్ప బంధం "వివాహ బంధం"

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు, ఎంపీ తనుజారాణి

విశాలాంధ్ర - చింతపల్లి: బంధాలన్నింటిలో గొప్ప బంధం వివాహ బంధం అని పాడేరు శాసనసభ్యుడు మత్స్యరాస విశ్వేశ్వర రాజు, అరకు పార్లమెంటు సభ్యురాలు గుమ్మ తనుజా రాణిలు అన్నారు. వైసీపీ మైనార్టీ సెల్ అల్లూరి జిల్లా మాజీ అధ్యక్షుడు జనాబ్ షేక్ నాగూర్ బాబు, నూర్జ హన్ (బేబి) దంపతుల కుమారుడి వివాహ (నిఖా) ఆహ్వానం మేరకు ముఖ్య ఆహ్వానితులుగా హాజరైన వారు నూతన దంపతులు షేక్ సలీమ్, శిలార్ భేగం దంపతులను ఆశీర్వదించి, నాగూర్ బాబు, నూర్జహాన్ దంపతులు ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని బంధాలలో వివాహ బంధం అతి ముఖ్యమైనదని కుటుంబ వ్యవస్థ ఏర్పడేందుకు వివాహ బంధం ప్రధాన భూమిక వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా పాడేరు మాజీ శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, నాయకులు చెట్టి వినయ్, చింతపల్లి, జి కే వీధి, కొయ్యూరు ఎంపీపీలు కోరాబు అనూష దేవి, బోయిన కుమారి, బడుగు రమేష్, స్థానిక జడ్పీటీసీ పోతురాజు బాలయ్య, స్థానిక ఎంపీటీసీలు దాసరి ధారలక్ష్మి, చిందాడ జయలక్ష్మి, చౌడు పల్లి సర్పంచ్ లలిత, జి మాడుగుల విశాలాంధ్ర పాత్రికేయుడు షేక్ అమీర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల ర్యాలీ

విశాలాంధ్ర - చింతూరు: జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు జనవరి 16వ తేదీ నుండి ఫిబ్రవరి15 వరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా చింతూరులో సోమవారం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ చెల్లారావు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎర్రం పేట లోని ఎంవిఐ కార్యాలయం నుండి చింతూరు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో టాటా మ్యాజిక్‌లు, ఆటోల ఓనర్‌లు, కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ చెల్లారావు మాట్లాడుతూ డ్రైవర్లు విధిగా లైసెన్స్ కలిగి ఉండాలని, నిర్దేశించిన స్పీడ్‌లోనే వాహనాలు నడపాలని కోరారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదని నడిపితే భారీ జరిమానాలు అధికారులు విధిస్తారని అన్నారు. పరిమితి మించి ప్రయాణికులను వాహనాల్లో ఎక్కించే అలవాటు మానుకోవాలని సూచించారు. లారీలలో ఓవర్ లోడ్ వేయరాదని జరిమానాలు వేయించకుండా పరిమితిలోనే లోడు ఉండేలా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ చెల్లారావు, లారీ ఓనర్స్ అసోసియేషన్, సభ్యులు, మ్యాజిక్ ఓనర్లు, ఆటో ఓనర్లు, కాలేజీ విద్యార్థులు, భారీ ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు.

రైతుకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య

ఏవో విశ్వనాథ్

విశాలాంధ్ర - గంగవరం: రాష్ట్రంలోని భూమి గల ప్రతి రైతుకు ప్రభుత్వం ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి కె.విశ్వనాథ్ తెలిపారు. దీని ద్వారా రైతులకు వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం అన్నారు.

ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు,ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం నుండి వచ్చు వివిధ సబ్సిడీలు, పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందేందుకు వీలవుతుందన్నారు. ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఆధార్ నెంబర్, ఆధార్ అనుసంధానమైన ఫోన్ నెంబర్, పట్టాదారు పాస్ బుక్ తీసుకొని గ్రామంలో రైతు సేవా సిబ్బందిని కలిసి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు.

మన్యం బంద్‌ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - మక్కువ: మన్యం జిల్లా మక్కువ మండలంలో 1/70 చట్టం సవరించాలని స్పీకర్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఫిబ్రవరి 11, 12న జరుగుతున్న 48 గంటల బంద్‌ను విజయవంతం చేయాలని రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు ఊయక ముత్యాలు, పీడికసరి, ఉపాధ్యక్షులు పీడిక అసిరి, ఏజెన్సీ గిరిజన సంఘం నాయకులు మర్రి చెంచు పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మరల అధికారంలోకి వచ్చిన వెంటనే ఇక్కడ ఏర్పడిన మెజారిటీని చూసుకుని, కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఉన్న డబల్ ఇంజన్ సర్కార్ అని చెప్పే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ అండతో మరొకసారి 1 / 70 చట్టాన్ని రద్దు చేయడానికి బయలుదేరిందన్నారు. ఆదివాసులకు భూమి సమస్యలపై వచ్చిన వివాదాలు ఆదివాసులు నిరూపించుకోవాలన్న వైఖరిని తీసుకున్నాయని, భూవివాదాల్లో గిరిజనేతర భూస్వాములకు ప్రొటెక్షన్ ఆర్డర్ లు ఇస్తున్నారని, ఏజెన్సీ ప్రాంతాలలో నూటికి నూరు శాతం ఉపాధ్యాయ ఉద్యోగాలు దక్కే అవకాశం ఉన్న జీవో నెంబర్ 3ని సుప్రీంకోర్టు కొట్టి వేస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మౌనంగా ఉన్నాయి తప్ప వాటికున్న అధికారాలను ఉపయోగించి ఆదివాసి ఉద్యోగులకు న్యాయం చేసేందుకు పూనుకోవటం లేదన్నారు. ఈ నెల 11, 12 తేదీలలో జరిగే 48 గంటల బందును విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.

దుంబ్రిగూడ: ఈనెల 11, 12న చేపట్టే రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని స్థానిక గిరిజన సంఘం నాయకుల ఆధ్వర్యంలో ర్యాలీ మనోహరం నిర్వహించి నిరసనన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం నాయకులు టి.సూర్యనారాయణ, ఎస్.బి.పోతురాజులు మాట్లాడుతూ గిరిజనులకు రక్షణ కవచంగానున్న 1/70 చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రస్తుత అధికార పార్టీ నాయకుల ఆలోచనలకు, వ్యాఖ్యలకు నిరసనగా 48 గంటలపాటు చేపట్టే బందును విజయవంతం చేయాలని గిరిజన సంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, కార్మిక సంఘాలు సహకరించాలని వారు కోరారు. గిరిజన హక్కులు చట్టాలను కాపాడాల్సిన గిరిజన నాయకులు పార్టీలకతీతంగా బందులో పాల్గొని బంద్ విజయవంతానికి తోడ్పాటు ఇవ్వాలని వారు కోరారు. అంతకుముందు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ర్యాలీగా మండల కేంద్రం మూడు రోడ్ల జంక్షన్ వద్ద మానవహారాన్ని నిర్వహించారు. 1/70 చట్టాన్ని ప్రతిష్టంగా అమలుపరచాలని, అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చేసిన వాక్యాలు వెనక్కి తీసుకొని గిరిజనులకు క్షమాపణ చెప్పాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు విద్యార్థులు పలు ప్రజా సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు చర్యలు పాటిస్తే ఫైలేరియా నిర్మూలన సాధ్యం

విశాలాంధ్ర - బలిజిపేట: ప్రజలు ముందస్తు చర్యలు పాటిస్తే ఫైలేరియా వ్యాధిని శాశ్వతంగా నిర్మూలన చేయవచ్చునని మలేరియా విశాఖ జోనల్ అధికారిని డాక్టర్ ఎం శాంతి ప్రభ అన్నారు. సోమవారం ఆమె మండలంలోని మిర్తివలస లో జరుగుతున్న ఎం డి ఏ కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఫైలేరియా వ్యాధికి గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫైలేరియా వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని ఈ సందర్భంగా కోరారు. ఈమె వెంట జోనల్ ఆఫీసు ఎంపీహెచ్ఈఓ తిరుపతిరావు, వైద్య సిబ్బంది ఉన్నారు

గ్రామాల్లో ప్రజలకు ఉపయోగపడే పనులు చేపట్టాలి: కలెక్టర్

విశాలాంధ్ర - పార్వతీపురం: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద గ్రామాలకు, గ్రామాల్లో ప్రజలకు ఉపయోగ పడే పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్), ఉపాధి హామీ, ఎం ఎస్ ఎం ఇ సర్వే తదితర అంశాలపై సోమవారంనాడు జిల్లా, మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు గ్రామాల్లో సంపద సృష్టించాలన్నారు. పంట చెరువులు, నీటి నిలువ కట్టడాలు, పంట పొలాలకు వెళ్లే కాలువల పూడిక తీత తదితర పనులు చేపట్టవచ్చని ఆయన చెప్పారు. గృహ నిర్మాణంలో 90 రోజుల పని దినాలు ఉపయోగించ వచ్చని అన్నారు. శ్రమ సంఘాలను శక్తి సామర్థ్యాల మేరకు విభజించి పనులు అప్పగించడం ద్వారా మంచి ఫలితాలు సాధించ వచ్చని ఆయన సూచించారు. ఉపాధి హామీలో పని దినాలు కల్పించడం వలన మెటీరియల్ కంపోనెంట్ వస్తుందని అన్నారు. ఎం ఎస్ ఎం ఇ సర్వే లో గ్రామ, వార్డు సచివాలయం సిబ్బంది అందరూ పాల్గొనాలని ఆయన ఆదేశించారు. సర్వే త్వరగా పూర్తి చేయక నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. మున్సిపాలిటీలలో ప్రగతి తక్కువగా ఉందని ఆయన చెప్పారు. . ప్రజా సమస్యల పరిష్కార వేదిక కింద అందిన అర్జీలకు సంతృప్తికర పరిష్కారం అందించాలని ఆయన ఆదేశించారు. అర్జీల పరిష్కారంపై ఆడిటింగ్ పక్కాగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఒక గ్రామం నుండి ఒక సమస్య వస్తే అటువంటి సమస్యలు గ్రామంలో మరల తిరిగి రాకుండా పరిష్కారం ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. రైతులు పిఎం కిసాన్ పథకం కింద రైతు నమోదు కార్యక్రమంలో ఫిబ్రవరి మాసాంతానికి నమోదు కావాలని స్పష్టం చేశారు. పిఎం సూర్య ఘర్ క్రింద ఎక్కువ యూనిట్లు నమోదు కావాలని ఆయన ఆదేశించారు. గురువారం "పల్లె నిద్ర" కార్యక్రమం నిర్వహించాలని, శుక్రవారం గ్రామదర్శిని కార్యక్రమంలో సూర్య ఘర్ గృహాలను సందర్శించాలని ఆయన ఆదేశించారు. పిఎం జన్ మాన్ పనులు వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. కీటక జనిత వ్యాధుల యాప్ లో వివరాలు నమోదు చేయాలని ఆయన అన్నారు.

ఈనెల 18, 24న ఎన్నికల పీఓలకు శిక్షణ:

జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక మాట్లాడుతూ ఈనెల 18, 24 తేదీల్లో శాసన మండలి ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సంబంధిత అధికారులు ఆయా విభాగాల ఏర్పాట్లను పర్యవేక్షించాలని ఆమె ఆదేశించారు. ఈవీడియో కాన్ఫరెన్స్ లో పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అశు తోష్ శ్రీవాస్తవ, సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పాలకొండ సబ్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

శంబర అమ్మవారి హుండీ లెక్కింపు

విశాలాంధ్ర - మక్కువ: మన్యం జిల్లా మక్కువ మండలం సంబర గ్రామంలో సోమవారం పెద్దల సమక్షంలో హుండీలను తెరిచి లెక్కింపులు చేయడం జరిగింది. శంబర శ్రీ అమ్మవారి దేవాలయం చదురు గుడి వద్ద ఉన్న 6 శాశ్వత హుండీలను తెరచి లెక్కించగా రూ.14,62,984.00, వనం గుడి వద్ద గల 6 శాశ్వత హుండీలను తెరచి లెక్కించగా రూ.4,53,199.00లు ఆదాయం వచ్చింది. మొత్తం హుండీలు ఆదాయం రూ,, 19,16,183.00 లు వచ్చిందని ఆలయ కార్యనిర్వక అధికారి వివి సూర్యనారాయణ తెలిపారు.

పెండింగ్ అర్జీలను తక్షణం పరిష్కరించాలి

విశాలాంధ్ర - అనంతగిరి: ఇటీవల జరిగిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను తక్షణం పరిష్కరించాలని అనంతగిరి తహశీల్దార్ మాణిక్యం తెలిపారు. సోమవారం మండల రెవెన్యూ కార్యాలయంలో మండలంలో విధులు నిర్వహిస్తున్న గ్రామ రెవెన్యూ అధికారులు తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు ముఖ్యంగా ఇటీవల నెల రోజులు పాటు రెవెన్యూ సదస్సులు జరిగాయని అందులో 1051 దరఖాస్తులు రాగా అందులో 213 దరఖాస్తులు పరిష్కారమయ్యే అని మిగిలిన కూడా పరిష్కారమయ్యేలా ప్రతి ఒక్క వీఆర్వో కృషి చేయాలని తాసిల్దార్ తెలిపారు. అప్పటికి పరిష్కారం కాకపోతే వాటికి తగ్గ కారణాలు లబ్ధిదారులకు తెలియజేయాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ రెవెన్యూ సదస్సు విజయవంతం అయినట్లుగా దరఖాస్తులు పరిష్కారంలో కూడా అదే ధోరణితో విఆర్వోలు చేయాలని ఆదేశించారు. అప్పుడే అనంతగిరి మండలం జిల్లాలో ముందంజలో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాస్ శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతారాహిత్యంగా వాహనాలు నడపరాదు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: వాహనదారులు అజాగ్రత్త, బాధ్యతారహితంగా వాహనాలు నడపకూడదని ఇంధన శకట తనిఖీదారు యం. శశికుమార్అన్నారు.రహదారి భద్రతా మాసోత్సవాలలో బాగంగా సోమవారం జిల్లా రవాణా శాఖా కార్యాలయంలో రహదారి ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలు గూర్చి మాక్స్ కాబ్/ టాక్సీ కాబ్/ మోటార్ కాబ్ డ్రైవర్స్‌కు అవగాహన కల్పించారు. వాహనదారులు ట్రాఫిక్ సిగ్నల్స్ నియమ నిబంధనలపై అవగాహనా కల్పించారు. రహదారి ప్రమాదాలపై అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చే ప్రోత్సాహక లబ్ధి కొరకు జిల్లాలోని ట్రాన్స్పోర్ట్ వాహనాలు నడిపే ప్రతి డ్రైవర్ ఇ - ఎస్ హెచ్ ఆర్ ఎ యం పోర్టల్‌లో తమ యొక్క పేరు, ఇతర వివరాలను నమోదు చేసుకోనవలసినదిగా కోరారు.అధిక వేగం, మద్యం సేవించి, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని, అలా నడపడం వలన జరిగే అనర్థాలు గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సహాయ ఇంధన శకట తనిఖీదారుజి సత్యనారాయణ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి సీతారాం,మెడికల్ ఆఫీసర్ డా .వి నారాయణ రావు,రవాణా శాఖకు సంబంధిన మినిస్టీరిల్ సిబ్బంది, కానిస్టేబుల్, హెూం గార్డ్స్, తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ మాత్రలు తప్పక వేయించండి

విశాలాంధ్ర - అనంతగిరి: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా సోమవారం నాడు నిర్వహించిన కార్యక్రమంలో నులిపురుగు నివారణ మాత్రలు వేయించారు. మండలంలో లంగుపర్తి, అనంతగిరి, భీమవరం, పీనకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గల వైద్యాధికారులు ఆ పరిధిలో ఉన్న విద్యార్థులకు ఈ మాత్రలు వేయించారు. ముఖ్యంగా ఒకటి నుంచి 19 ఏళ్ల వయసుగల వారికి ఈ మాత్రలు వేయించడం జరిగింది. పిహెచ్‌ఏల పరిధిలో గల ఉన్న ఆశ్రమ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఈ మాత్రలు వేయించారు. ఈ మాత్రలు అందనివారు ఈ నెల 17న మరల ఇస్తామని ఆయా వైద్యాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లుంగపర్తి వైద్యాధికారిని మంజు భార్గవి, అనంతగిరి వైద్యాధికారిణి, భీమవరం పినకోట వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు

వినయ్ కుమార్‌కు సన్మానం

విశాలాంధ్ర - ఎటపాక: ఎటపాక మండలం నెల్లిపాక గ్రామానికి చెందిన ముదిగొండ. వినయ్ కుమార్ ను ప్రముఖ ఆయుర్వేదిక్ వైద్యులు డాక్టర్ జమాల్ ఖాన్ దుశ్శాలువాతో సన్మానించారు. అనంతరం డాక్టర్ జమాల్ ఖాన్ మాట్లాడుతూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్న యువకుడు వినయ్ కుమారనీ, మండలాల్లో ప్రమాద బారిన పడిన ఎంతోమంది క్షతగాత్రులను దగ్గరుండి హాస్పటల్లో చేర్చే వరకు తన వంతుగా సహాయాన్ని అందిస్తున్నాడని, అతనికి సేవ చేసే మనస్తత్వం ఉన్న వ్యక్తని ఆయన సేవలు గుర్తించి శాలువాతో సన్మానించారన్నారు.

గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - సాలూరు: రాబోవు విద్యాసంవత్సరానికి (2025-26) ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పిఎన్ బొడ్డవలస లో ఉన్న అంబేద్కర్ గురుకులంలో 5వ తరగతి, జూనియర్ ఇంటర్ ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ ఆశీర్వాదం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 7 వ తేదీ నుండి మార్చి 6 వ తేదీలోగా ఆన్లైన్‌లో గానీ పిన్.బొడ్డవలస గురుకులంలోగానీ దరఖాస్తు చేసుకోవాలన్నారు.5 వ తరగతిలో ప్రవేశాలకు ధరఖాస్తు చేసుకోవలసిన ఎస్సీ ఎస్టీ విద్యార్థులు 01-09-2012 నుండి 31-08-2016 మధ్యలో జన్మించి ఉండాలన్నారు.ఓసీ,బీసీ విద్యార్థులు 01-09-2014 నుండి 31-08-2016 మధ్యలో జన్మించి ఉన్నవారు అర్హులని తెలిపారు. ధరఖాస్తు నమోదు చేయుటకు విద్యార్థి ఆధార్, కుల ధృవీకరణ పత్రం,తెలుపురంగు రేషన్ కార్డ్ తో పాటు చరవాణి నంబరు కలిగి ఉండాలన్నారు.

నులిపురుగుల మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలి

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం మండలం బందలుప్పి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఒకటి నుండి 19 ఏళ్ల లోపు వయసున్న అంగన్ వాడి కేంద్రంలో వారికి ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలలో ఉన్న మొదలగు వారందరికీ ఈ మాత్రలు దగ్గరుండి వైద్య సిబ్బందితో వేయడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లడుతూ పిల్లలలో నులి పురుగులు వలన పోషకాహారం లోపం, కడుపునొప్పి రావడం వాటి వలన ఆనారోగ్య సమస్యలు రావడం జరుగుతుందని ఒకటి నుండి 19 ఏళ్ల వయసు వారందరూ ఈ మాత్రలు వేసుకోవడం మంచిదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జయగౌడ్, ఎఎన్ఎం, ఎం.ఎల్.హెచ్.పి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ రూపకల్పన అత్యద్భుతం

విశాలాంధ్ర - చింతపల్లి: ప్రజా సమస్యలు వెలికి తీసి వాటి పరిష్కారానికి కృషి చేయడంలోనే గాక, క్యాలెండర్ రూపకల్పనలోనూ విశాలాంధ్ర చూపుతున్న చొరవ అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి పనసల ప్రసాద్ అన్నారు. పూర్వ విద్యార్థుల (1988 - 89) ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఓఎన్జిసి డిప్యూటీ కలెక్టర్ పనసల భాగ్యవతి తో కలిసి ఆత్మీయ అతిథిగా విచ్చేసిన ఆయన స్థానిక విశాలాంధ్ర పాత్రికేయుడు షేక్ కాసిం వల్లి, సహచర విద్యార్థుల సమక్షంలో విశాలాంధ్ర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడు దశాబ్దాలుగా విశాలాంధ్ర పత్రిక ప్రజా పక్షం వహిస్తూ ఎన్నో ఉద్యమాలు చేసిందన్నారు. అటువంటి విశాలాంధ్ర దినపత్రిక యాజమాన్యం ప్రతి ఏటా క్యాలెండర్ రూపకల్పనలో తన ప్రతిభను మెరుగుపరుచుకుంటూ ప్రజలకు ఎనలేని సేవలు అందిస్తుందన్నారు. క్యాలెండర్ రూపకల్పనకు ప్రతి ఏటా ఆయా మండలాలలో పాత్రికేయులు చేస్తున్న కృషి ఎనలేనిది అన్నారు. క్యాలెండర్ రూపకల్పనలో ప్రకటనలు సేకరించడమే గాక, ప్రజా సమస్యలను వెలికి తీసి అటు అధికారులకు ఇటు పాలకులకు మధ్య వారధిగా వారు చేస్తున్న కృషి అభినందనీయమని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు.

జిల్లాలో ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర - పార్వతీపురం: జిల్లాలో 10 ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రాక్టికల్స్ సోమవారం ప్రారంభమైనట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి డి.మంజులావీణ తెలిపారు. ఒకేషనల్ జూనియర్ కళాశాలలో రెండవ విడత ప్రాక్టికల్స్ పరీక్షలు ప్రారంభమైనట్లు తెలిపారు. జిల్లాలోని ఇంటర్మీడియట్ బోర్డు నియమ నిబంధనల మేరకు ప్రాక్టికల్ పరీక్షలు పగడ్బందీగా నిర్వహించడం జరుగుతుందన్నారు. పలు కళాశాలలను తనిఖీ చేసినట్లు తెలిపారు. జిల్లాలోని 37 జూనియర్ కళాశాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 20 వరకు బ్యాచల వారిగా జరుగుతాయన్నారు.

పదోతరగతి విద్యార్థిని ఆత్మహత్య

విశాలాంధ్ర - కురుపాం: కురుపాం మండలం లంకాజోడు ఆశ్రమ పాఠశాలలో 10వ చదువుతున్న పువ్వల వాసవి (15) అనే గిరిజన విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. జీ.శివడలోని తమ ఇంట్లో పురుగుల మందు త్రాగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. పురుగుల మందు తాగిన విద్యార్థినిని వైద్యం కోసం గుమ్మలక్ష్మీపురం మండలం భద్రగిరి సామాజిక ఆరోగ్య ఆసుపత్రికి తరలించినా ఫలితం లేకపోయిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఎల్విన్ పేట పోలీసులు కేసు నమోదు చేసి, ఆత్మహత్యకు గల కారణాలను ఆరా తీసి దర్యాప్తు చేస్తున్నారు.

బంద్‌కు ఆదివాసి సంక్షేమ పరిషత్ సంపూర్ణ మద్దతు

విశాలాంధ్ర - ఎటపాక: మన్యం బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు బంగారు వెంకటేశ్వర్లు ప్రకటనలో తెలిపారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ చింతకాయల అయ్యనపాత్రుడు చేసిన వ్యాఖ్యలు పట్ల 1/70 చట్టానికి ప్రమాదం పొంచి ఉందన్నారు. చట్ట సవరణ చేసి ఏజెన్సీలో సంపద మొత్తం దోచుకోవడానికి, ఇప్పటికే ఆదివాసీల భూములు సగంవలస గిరిజనేతరులు ఆక్రమించి, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటూ, ఆర్థికంగా బలపడి 1/70 చట్టానికి తూట్లు పొడుస్తున్నారని, ఇప్పటికే ప్రమాదంలో వున్నప్పటికీ చట్ట సవరణ వ్యాఖ్యలు చేసిన, అయ్యన పాత్రుడు బేషరతుగా ఆదివాసులకు క్షమాపణ చెప్పాలన్నారు.

నేటి నుండి మారాయిగూడెం సమ్మక్క జాతర

విశాలాంధ్ర - ఎటపాక : ఆంధ్ర, తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన దుమ్ముగూడెం మండలంలోని మారాయిగూడెంలో ప్రతిష్టాత్మకంగా జరిగే ఆదివాసి బిడ్డల సమ్మక్క సారక్క మినీ జాతర ఈనెల 11నుండి 15 వరకు జరగనుంది. ఈనెల 11 నుంచి 15వ తేదీ వరకు పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు దేవరబాలలు సోడి శాంతమ్మ, అచ్చమ్మ తెలిపారు. ఈ సమావేశంలో ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలను ఈ జాతర రూపంలో కాపాడుకోవడం అందరి బాధ్యత తెలియజేశారు.

హృద్రోగులకు ఉచితంగా ఖరీదైన ఇంజక్షన్

ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రాహుల్

విశాలాంధ్ర - వై.రామవరం: గుండె పోటుకు గురైన బాధితులకు రూ.45 వేలు విలువ చేసే అత్యంత ఖరీదైన టెనెక్ట్ ఫ్లేజ్ ఇంజక్షన్ ను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని ఇది ఆసుపత్రిలో అందుబాటులో ఉందని వై.రామవరం సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డా.రాహుల్ తెలిపారు.ఇప్పటికే దీనికి సంబంధించిన పోస్టర్లను మండలంలో ప్రధాన సెంటర్లు, ప్రభుత్వ కార్యాలయాలు, మారుమూల గ్రామాల్లోను ఆవిష్కరించి ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ఛాతీ నొప్పి,శ్వాస ఆడకపోవడం,చమటలు పట్టడం, గుండెదడవంటి లక్షణాలు ఉంటాయని రోగిని ఆలస్యం చేయకుండా అందుబాటులో ఉన్న ఆరోగ్య కేంద్రాలకు తీసుకొచ్చి సేవలను పొందాలని ఆయన సూచించారు.ఈ ఇంజక్షన్ తో గుండెకు భరోసా కల్పించడమే తమ లక్ష్యమని ఆయన అన్నారు.

ఎంపీహెచ్‌ఏలకు అందని వేతనాలు

విశాలాంధ్ర - వై.రామవరం: 14 నెలలుగా జీతాలు లేక వై.రామవరం మండలం చవిటి దిబ్బలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఎంపీహెచ్ ఏ లు ఆకలితో అలమటిస్తున్నారు.ఎంపీహెచ్ ఏ లు కె.వీరయ్య,వి.కుమారస్వామి లు ఈ మేరకు తమ ఆవేదన వ్యక్తం చేశారు.2006 నుండి కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేసిన తమకు 2023 నవంబర్ వరకు జీతాలు ఇచ్చారని,1.4.2024 నుండి తాము రెగ్యులర్ అయ్యామని అయినా కేడర్ స్ట్రెంక్త్ లేదని జీతాలు చేయమని అడ్డతీగల ఎస్‌టీఓ చెప్పారన్నారు. దీనిపై కాకినాడ డి ఎం హెచ్ ఓ,రంపచోడవరం ఏ డి హెచ్ ఎం ఓ లను పలుమార్లు కలిశామన్నారు.కాకినాడ కలక్టరేట్ లో గ్రీవెన్స్ లో కూడా ఫిర్యాదు చేసినా పరిష్కారం లేదన్నారు.జీతాలు లేకపోవడం తో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఉన్నతాధికారులు న్యాయం చేయాలని వారు కోరారు.

గర్భిణులు ఆసుపత్రిలోనే ప్రసవం పొందాలి

దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు

విశాలాంధ్ర - సీలేరు: గర్భిణీలు ఆసుపత్రిలోనే ప్రసవం పొందాలని దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు అన్నారు. సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మంత్రిత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 79 మంది గర్భిణులకు ప్రత్యేక ఆరోగ్య తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ నెలలు నిండిన గర్భిణీలు ప్రసవ సమయానికి 10 రోజుల ముందు ఆసుపత్రిలో చేరాలన్నారు. గర్భిణీలు గృహంలో ప్రసవం పొందడం వల్ల తల్లి బిడ్డ ఆరోగ్యానికి ప్రమాదమన్నారు. ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో గర్భిణీలు ప్రసవం పొందాలని ఆమె సూచించారు. గర్భిణీలు పోషకాహారం తీసుకుంటూ క్రమంగా ఆరోగ్య తనిఖీలు చేయించుకోవాలన్నారు. 9 నెలలలో ఒకసారైనా చింతపల్లి ఏరియా ఆసుపత్రికి వెళ్లి అల్ట్రా సౌండ్ స్కానింగ్ చేయించుకోవాలన్నారు. చింతపల్లిలో ఉన్న గర్భిణీల వసతిగఅహాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ ఆల్బెండజల్ మాత్రలను వేయించారు. నులిపురుగులు మాత్రలు వేసుకోవడం వల్ల రక్తహీనత ఇతర రోగాలను నివారించుకోవచ్చు అన్నారు. కార్యక్రమంలో పారామెడికల్ ఉద్యోగులు వి.సోమరాజు, జి.మూర్తి, ఎం.మహేష్, కే.అనిల్, కుమార్, బాబుజి, ఎన్.నాగేశ్వరరావు పాల్గొన్నారు

వైద్య ఆరోగ్య సిబ్బందికి రుణపడి ఉంటా

హెల్త్ అసిస్టెంట్ శెట్టి నాగరాజు

విశాలాంధ్ర - పాడేరు: నా కష్టంలో బాసటగా నిలిచినా వైద్య సిబ్బంది అందరికీ నేను రుణపడిఉంటానని శెట్టి నాగరాజు హెల్త్ అసిస్టెంట్ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం ఆరడ కోట వద్ద డిసెంబర్ 22న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై చనిపోయే పరిస్థితిలో ఉన్న నన్ను పాడేరు ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అందించి వైజాగ్ తరలించి చికిత్స అందించి ప్రాణం చివరి దశలో ఉన్న నన్ను బ్రతికించిన వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జమల్ భాష కు పైసా డబ్బులు లేకపోయినా ప్రైవేట్ హాస్పిటల్ చేర్పించి నా భార్య పుస్తెలతాడు అమ్మి ఫీజు చెల్లించిన ఇంకా డబ్బులు అవసరమై ఉండగా ఎటువంటి అభ్యర్థన లేకుండానే అల్లూరి సీతారామరాజు జిల్లా పారామెడికల్ సిబ్బంది కి, మినుములూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర సిబ్బందికి, ఆశ వర్కర్స్ , యావత్తు పెద్ద మొత్తం లో సాయం చేసి నందుకు, యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఏ వి నాగేశ్వర్ రావు , జగన్ , సత్యనారాయణ రాష్ట్రవ్యాప్తంగా పిలుపు ఇవ్వడంతో మిత్రులు విజయ్, లోకనాథ్ దీప్తి దేశి నాయక్,మురళి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రాష్ట్ర పారామెడికల్ సిబ్బంది అందరూ ఆర్థిక సహాయం చేయడంతో, నా కుటుంబ సభ్యులైన ధ్రువ ఇంక చాలామంది కుటుంబ సభ్యులు చేసిన ఆర్థిక సహాయం తో నా యొక్క వైద్య ఖర్చుల బారం నుండి బయటపడి ఆరోగ్య వంతుడనై ఈరోజు ఆరోగ్యపరంగా మరో పునర్ జన్మ పొంది మీ ముందు ఉండగలిగినందుకు మీ అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ జీవితాంతం ఋణ పడి ఉంటానని సంఘపరంగా ఎప్పుడు మీకు చేదోడు వాదోడుగా ఉంటానని మరొకసారి కృతజ్ఞతలు తెలిపారు.

హత్య కేసులో నేరస్తుడికి జీవిత ఖైదు, జరిమానా

విశాలాంధ్ర - గంగవరం: హత్య కేసులో నేరం రుజువు కావడంతో నిందితుడికి జీవిత ఖైదుతో పాటు 5000 రూపాయలు జరిమానా విధిస్తూ రాజమహేంద్రవరం 5వ సెషన్ కోర్టు జడ్జి తీర్పు ఇచ్చారని అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహమూర్తి తెలిపారు. కేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. 2021 సంవత్సరంలో మండలంలోని పెద్ద అడ్డపల్లి గ్రామ శివారులో గుర్తుతెలియని మహిళ మృతదేహం ఉన్నట్లు వీఆర్వో రాజేశ్వరి గంగవరం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అప్పటి ఎస్సై షరీఫ్ కేసు నమోదు చేశారు. అప్పటి రంపచోడవరం ఏఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ పర్యవేక్షణలో అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ చాకచక్యంగా వ్యవహరించి మృతురాలి ఆచూకీ కనుగొన్నారు. విజిటింగ్ కార్డ్, సిసి ఫుటేజ్ ఆధారంగా మృతురాలు కాకినాడ జిల్లా పండూరుకు చెందిన నువ్వుల పాపగా గుర్తించారు. అనంతరం విచారణలో ఆమె అదే గ్రామానికి చెందిన ఎర్రంశెట్టి రవికుమార్ కు అప్పుగా రెండు లక్షల రూపాయలు ఇవ్వగా తిరిగి అప్పు చెల్లించమని ఒత్తిడి చేయడంతో అప్పు తిరిగి చెల్లించే పరిస్థితి లేకపోవడంతో హత్య చేసినట్లు ముద్దాయి రవి కుమార్ పోలీసుల విచారణలో అంగీకరించారు. తదనంతరం కేసు రాజమహేంద్రవరం 5వ సెషన్స్ కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేయగా విచారణ చేపట్టారు. ఈ నేపథ్యంలో సోమవారం 5వ సెషన్స్ కోర్టు జడ్జి దబ్బిరి విజయ్ గౌతమ్ ముద్దాయికి జీవిత ఖైదు విధించారు.

అలాగే 5000 రూపాయలు జరిమానా కూడా విధించారు . ఈ కేసులో అప్పటి పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మణ్ నాయక్, ప్రస్తుత అసిస్టెంట్ ప్రాసిక్యూటర్ కే రాధాకృష్ణ వాదన వినిపించారు. సకాలంలో కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టి నిందితుడికి శిక్షపడేలాగా కృషి చేసిన కోర్టు మానిటరింగ్ సెల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు, అడ్డతీగల సీఐ నరసింహమూర్తి, ఎస్సై వెంకటేష్, హెడ్ కానిస్టేబుల్ చిట్టిబాబు,మాధవరావు లను అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, రంప చోడవరం డిఎస్పి సాయి ప్రశాంత్ ప్రత్యేకంగా అభినందించారు.

పిల్లల్లో రక్త హీనత నివారణకు ఆల్బెండజోల్

విశాలాంధ్ర - చింతపల్లి: పిల్లల్లో రక్తహీనత నివారణకు ఆల్బెండజోల్ నివారణకు విధిగా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని జెర్రెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు మహమ్మద్ మజీద్, మణిదీప్ లు అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ ఒకటి నుండి 19 ఏళ్ల లోపు పిల్లలందరికీ ఈ మాత్రలు మ్రింగించడం వలన పిల్లల్లో రక్తహీనతతో పాటు వివిధ రుగ్మతల నుండి రక్షణ పొందవచ్చునన్నారు. నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా సోమవారం ఏజెన్సీలోని ఆసుపత్రులు పలు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలలోను , అలాగే ప్రైవేటు పాఠశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవ (డి వార్మింగ్) కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. శిశు సంక్షేమ శాఖ అధికారుల పర్యవేక్షణలో స్థానిక వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో ఒకటి నుండి 19 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలందరికీ మధ్యాహ్న భోజన అనంతరం అరగంట తర్వాత ఆల్బెండజోల్ మాత్రలు చప్పరించి, నమిలి మ్రింగే విధంగా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. స్థానిక (చింతపల్లి) జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో స్థానిక మండల విద్యాశాఖ అధికారి పనసల ప్రసాద్ తో కలిసి ఎంపీడీవో యు, ఎస్, వి, శ్రీనివాసరావు విద్యార్థులకు నులిపురుగుల నివారణకై ఆల్బెండజోల్ మాత్రలు మ్రింగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఐటిఐలో అప్రెంటిస్ మేళా

విశాలాంధ్ర - సాలూరు: స్థానిక ప్రభుత్వ ఐటిఐలో ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ మేళాను సోమవారం నిర్వహించినట్లు ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కోట్ల శ్రీనివాసరావు తెలిపారు. సాలూరు ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో చదువుకొని ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నిర్వహించిన మేళాలో 56 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. వీరిలో 35 మందిని వివిధ సంస్థల వాళ్లు ఎంపిక చేశారన్నారు.వెసువాస్ ఇండియా లిమిటెడ్, పాటిల్ రైల్వే ఇన్ఫ్రాస్ట్రక్చర్,ఎన్ ఆర్‌బి బేరింగ్ లిమిటెడ్ కంపెనీ వాళ్లు పాల్గొన్నారన్నారు.ఎంపిక అయిన 35 మంది అభ్యర్థులకు ఫిబ్రవరి 15 తేదీన జాయిన్ అయ్యేందుకు వీలుగా పత్రాలను అందజేశారన్నారు. ఎంపిక అయిన వారికి నెలకి 15000,14000,12500 చొప్పున స్టైఫండ్‌గా ఇస్తారన్నారు. సోమవారం ప్రధానమంత్రితో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ కు 162 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.